ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక




## హిండెన్‌బర్గ్‌కు సెబీ ఛైర్‌పర్సన్ షోకాజు నోటీసులు

2లో..

సంపుటి: 2 | సంచిక: 123 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 12 ఆగస్టు 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# హైదరాబాద్‌కు మరో భారీ పెట్టుబడి

## ఏఐ ఆధారిత డేటా సెంటర్‌పై చర్చలు

### అమెరికా పర్యటనలో కంపెనీ ప్రతినిధులతో సంప్రదింపులు



హైదరాబాద్, ఆగస్ట్ 11 (ప్రభాత ఉదయం): పెట్టుబడులే ప్రధాన లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి బృందం.. బిజీ బిజీగా గడుపుతోంది. పెద్ద పెద్ద కంపెనీల ప్రతినిధులతో సమావేశమవుతూ.. పెట్టుబడులు తీసుకొచ్చే ప్రయత్నాల్లో సఫలమవుతోంది రేవంత్ బృందం. ఇప్పటికే పలు కంపెనీలు.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబర్చగా.. ఇప్పటికే హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టిన కంపెనీ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డేటా సెంటర్‌ను విస్తరించేందుకు.. ఆసక్తి ప్రదర్శించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధి బృందంతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై చర్చలు జరిపారు. ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్ నగరంలో ఉంది. అయితే.. గతేడాది అమెజాన్ డెడికేటెడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ "అమెజాన్ ఎయిర్" ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. అమెజాన్ వెబ్ సర్వీసెస్‌కు సంబంధించి హైదారాబాద్‌లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్ని విస్తరించే ఆలోచనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. ఈ సందర్భంగా.. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని

..మిగతా 2లో





# సీతారామ ప్రాజెక్టు పంపుల ట్రయల్ రన్

## నిర్వహించిన మంత్రులు

### ఏటా 10 లక్షల ఎకరాలకు నీరు: మంత్రి ఉత్తమ్

భద్రాద్రి, ఆగస్ట్ 11 (ప్రభాత ఉదయం): తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి సీతారామ ప్రాజెక్టు పంపుల ట్రయల్ రన్ ప్రారంభించారు. సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్-2ను మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. భద్రాద్రి సీతారామ ప్రాజెక్టుతో ఏటా 10 లక్షల ఎకరాలకు నీరు అందించనున్నట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. గోదావరి జలాలతో భద్రాద్రి, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆగస్టు 15న ప్రాజెక్టు 2, 3 లిఫ్ట్ ఇరిగేషన్లను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఏడాది ఆగస్టు 15 నాటికి ఆయకట్టులోని ప్రతి ఎకరానికి నీరందిస్తామని చెప్పారు. ఇటీవల చెప్పినట్లుగానే అదేరోజు సీఎం రేవంత్ రెడ్డి రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. రీడిజైన్ పేరుతో బీఆర్ఎస్ హయాంలో రూ.8 వేల కోట్లు వృథా చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. రెండు దఫాలు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా, సీతారామ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి జలాలు వస్తాయన్నారు. పంప్ హౌస్‌ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువలు త్వరగా పూర్తి చేస్తామన్నారు. మొదటి పంపు హౌజ్ ట్రయల్ రన్‌ను గత జూన్‌లో విజయవంతంగా నిర్వహించినట్టు తెలిపారు. రెండో పంపు హౌజ్ ట్రయల్ రన్‌ను జులై 2న విజయవంతంగా నిర్వహించినట్టు వెల్లడించారు. రైతుల కష్టాలు ఇకపై తొలగిపోయాతాయని అన్నదాతల కళ్లల్లో ఆనందాన్ని చూడడమే తమ లక్ష్యమన్నారు. రాజీవ్ నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, ఇందిరా సాగర్‌లను ఒకే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌గా విలీనం చేసి భద్రాద్రి సీతారాముడి పేరు మీదుగా సీతారామ ఎత్తిపోతల పథకంగా ప్రభుత్వం పేరు మార్చింది. ఈ ప్రాజెక్టును స్వాతంత్ర దినోత్సవం రోజున సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. గోల్కొండ కోటలో జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నాక.. హెలికాప్టర్ ద్వారా ఖమ్మం జిల్లా వైరాకు రేవంత్ రెడ్డి చేరుకుంటారు. సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్‌లను స్విచ్చాన్ చేసి ప్రారంభిస్తారు. అనంతరం వైరాలో జరగనున్న బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువుల భారీ ర్యాలీ

## దాడులను నిరసిస్తూ రోడ్లపై నినాదాలు

చిట్టగాంగ్, ఆగస్ట్ 11 (ప్రభాత ఉదయం): బంగ్లాదేశ్‌లోని హిందువులు భారీ ర్యాలీ నిర్వహించారు. తమపై జరుగుతున్న దాడులపై నిరసన వ్యక్తం చేశారు. షేక్ హసీనా రాజీనామా చేసి వెళ్లిపోయిప్పటి నుంచి ఆందోళనకారులు హిందువులే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారు. పలు చోట్ల ఆలయాలు ధ్వంసం చేశారు. హిందువు ఇళ్లలోకి చొరబడి విధ్వంసం సృష్టించారు. అప్పటి నుంచి తీవ్ర అసహనంతో ఉన్న హిందువులు ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చారు. బంగ్లాదేశ్ రాజధాని ధాకాతో పాటు చిట్టగాంగ్‌లో లక్షలాది మంది హిందువులు ర్యాలీ చేశారు. పలు జిల్లాల్లో వీళ్లపై దాడులు జరుగుతున్నాయి. వేలాది మంది హిందువులు ఈ దాడులు తట్టుకోలేక భారత్‌కి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. హిందువులపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అంతే కాదు. పార్లమెంట్‌లో మైనార్టీలకు

..మిగతా 2లో






# రైతులకు గుడ్ న్యూస్

## 109 రకాల పంటల వంగడాలను విడుదల చేసిన ప్రధాని

న్యూఢిల్లీ, ఆగస్ట్ 11 (ప్రభాత ఉదయం): వ్యవసాయ ఉత్పాదకత, రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం సరికొత్త విత్తనాలను విడుదల చేశారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల్లో అధిక దిగుబడినిచ్చే, రకరకాల వాతావరణల పరిస్థితిని తట్టుకునేలా ఈ బయోఫోర్టిఫైడ్ విత్తనాలను తయారు చేశారు. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో అధిక దిగుబడినిచ్చే 109 రకాల పంటల వంగడాలను ప్రధాని మోదీ విడుదల చేశారు. 109 రకాల వంగడాలలో 61 పంటల్లో 34 క్షేత్ర పంటలు, 27 ఉద్యాన పంటలు ఉన్నాయి. ఈ విత్తనాల్లో.. పొలాల్లో పండే పంటల విషయానికొస్తే.. మినుము, నూనెగింజలు, చిక్కుడు, చెరకు, పత్తి సహా ఇతర పంటలు ఉన్నాయి. అలాగే ఉద్యాన పంటల విషయానికొస్తే, వివిధ రకాల పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, పువ్వులు, ఔషధ పంటలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రైతులతో పాటు శాస్త్రవేత్తలతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో పలు అంశాలపై చర్చించారు. ఇక షకాహార లోపం లేని భారతదేశాన్ని రూపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల వంటి అనేక ప్రభుత్వ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా బయో ఫోర్టిఫైడ్ రకాల పంటలను ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. దీంతో రైతులకు మంచి ఆదాయం రావడంతోపాటు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు లభిస్తాయని కేంద్రం అంచానవేస్తోంది.

# ఊడిపోయిన తుంగభద్ర డ్యామ్ గేటు

## లక్ష క్యూసెక్కుల నీరు వృథా

### త్వరగా గేటు పునరుద్ధరణ చేస్తాం

### కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

### ఆరా తీసిన ఏపీ సీఎం చంద్రబాబు

గద్వాల ప్రతినిధి, ఆగస్టు11(ప్రభాత ఉదయం) అధికారుల నిర్లక్ష్యంతో కర్ణాటక రాష్ట్రం పరిధిలో ఉన్న తుంగభద్ర డ్యామ్ గేట్ వరద ఉధృతికి కొట్టుకుపోయింది. శనివారం రాత్రి హెూస్పేట వద్ద ఉన్న తుంగభద్ర నదీ చైన్ లింక్ తెగడంతో 19వ గేట్ కొట్టుకుపోయినట్లు అధికారులు నిర్ధారించారు. డ్యామ్ ఇన్ ఫ్లో తగ్గడంతో రాత్రి డ్యామ్ గేట్లు మూసివేసేందుకు ప్రయత్నించారు. దీంతో 19వ గేటు చైన్ తెగింది. దీంతో అధికారులు ఆందోళన

..మిగతా 2లో



# జూరాలకు తగ్గిన వరద



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11(ప్రభాత ఉదయం)జూరాల ప్రాజెక్ట్‌కు వరద ప్రవాహం క్రమంగా తగ్గుతున్నది. ఎగువన వర్షాలు లేకపోవడంతో కర్ణాటక జలాశయాల నుంచి ప్రాజెక్టులోకి వచ్చే నీరు పూర్తి తగ్గుముఖం పట్టింది. ఆదివారం సాయంత్రానికి జూరాల జలాశయంలోకి ప్రస్తుతం 85,000 క్యూసెక్కుల నీరు వస్తున్నది. దీంతో అధికారులు ఆరు గేట్లు ఎత్తి 43,458, జల విద్యుత్ కేంద్రం ద్వారా 35,396 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లకుగాను 318.470 మీటర్ల వద్ద నీరు ఉన్నది. జూరాల గరిష్ఠ నీటి నిల్వ 9.657 టీఎంసీలు. ప్రస్తుతం 9.562 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.జూరాల ప్రాజెక్టుపై ఆధారపడిన నెట్టెంపాడు, బీమా ఎత్తిపోతల పథకాలతో పాటు కుడి, ఎడమ,సమాంతర కాలువలకు సాగు నీటిని యధావిధిగా విడుదల చేస్తున్నారు.



# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

## ఐదుగురు ఏపీ విద్యార్థుల మృతి

తిరువళ్లూరు. ఆగస్ట్ 11 (ప్రభాత ఉదయం): తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరు జిల్లా రామంజేరిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కంటైనర్ ట్రక్కును ఎదురుగా వచ్చి కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. మృతులంతా ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన వారిగా గుర్తించారు. అయితే వీరంతా చెన్నై లోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంజినీరింగ్ థర్డ్ ఇయర్ చదువుతున్నట్లు తెలిసింది. ఒంగోలు నుంచి తిరువళ్లూరుకు విద్యార్థులు వెళ్తుండగా చెన్నైకు 65 కిలో మీటర్ల దూరంలో ప్రమాదానికి గురయ్యారు. మృతులు నితీశ్ వర్మ, చేతన్ , యుగేశ్, నితీశ్, రామ్మోహన్ రెడ్డిగా క్షతగాత్రులు చైతన్య, విష్ణుగా గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుల మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందజేశారు. అతివేగమే ప్రమాదానికి కారణమని అంచనా వేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బంగ్లాదేశ్ అస్థిరతకు అమెరికానే కారణం

## షేక్ హసీనా సంచలన వ్యాఖ్యలు




న్యూఢిల్లీ, ఆగస్ట్ 11 (ప్రభాత ఉదయం): బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా సంచలన ఆరోపణలు గుప్పించారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం చోటు చేసుకున్న అస్థిరత, అల్లర్లు ఆందోళనలతోపాటు.. తన ప్రభుత్వం పడిపోవడానికి అమెరికా కారణం అని ఆమె ఆరోపించారు. అయితే అమెరికా ఈ దుస్సాహసానికి పాల్పడటానికి వెనుక ఒక బలమైన కారణం ఉందని తెలిపారు. బంగాళాఖాతంలో తన ఆధిపత్యాన్ని చాటుకునేందుకు వీలుగా ఉన్న సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని.. తాను అమెరికాకు అప్పగించనందునే అగ్రరాజ్యం ఇంతటి దుశ్చర్యకు పాల్పడిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఛాందసవాదుల మాటలు విని తప్పుదోవపట్టొద్దని ఈ సందర్భంగా బంగ్లాదేశ్ ప్రజలకు.. షేక్ హసీనా విజ్ఞప్తి చేశారు. ఆందోళనకారులు ఢాకాలోని తన అధికారిక నివాసాన్ని చుట్టుముట్టడంతో విధిలేని పరిస్థితుల్లో ఆర్మీ హెలికాప్టర్‌లో అక్కడి నుంచి వచ్చి.. భారత్‌లో తలదాచుకుంటున్న షేక్ హసీనాకు.. ఇతర దేశాల్లో ఆశ్రయం దొరక్కపోవడంతో ఢిల్లీలోనే ఉంటున్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తమ ప్రభుత్వ పతనానికి అమెరికానే కారణమని తాజాగా ఆరోపించారు. బంగాళాఖాతంలో అమెరికా ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తుంటే దానికి.. బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న తాను అడ్డుకోవడంతోనే అమెరికా ఈ పన్నాగం పన్నినట్లు షేక్ హసీనా పేర్కొన్నారు. బంగాళాఖాతంలోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని అమెరికాకు తాను అప్పగించనందుకే ప్రధాని పదవి నుంచి తనను తప్పించారని ఆమె హసీనా ఆరోపించారు. ఛాందసవాదుల వల్ల బంగ్లాదేశ్ వాసులు తప్పుదోవ పట్టవద్దని.. శాంతంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అయితే బంగ్లాదేశ్‌లో హింసను ఆపడానికే తాను.. అక్కడి నుంచి విదేశాలకు వచ్చినట్లు షేక్ హసీనా తెలిపారు. తాను బంగ్లాదేశ్ ప్రజల మృతదేహాలను చూడకుండా ఉండటానికి ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసినట్లు వివరించారు. బంగ్లాదశ్ విద్యార్థుల మృతదేహాలపై.. కొందరు అధికారంలోకి రావాలని కోరుకున్నారని.. కానీ దానికి తాను అంగీకరించలేదని షేక్ హసీనా స్పష్టం చేశారు. సెయింట్ మార్టిన్ దీవి సార్వభౌమాధికారాన్ని అమెరికాకు అప్పగించి బంగాళాఖాతంలో తన ఆధిపత్యాన్ని నెలకొల్పేందుకు అనుమతి ఇచ్చి ఉంటే.. తాను బంగ్లాదేశ్ ప్రధాని పీఠంపై ఉండేదాన్నని.. కానీ తాను అలా చేయలేదని తన దేశ ప్రజలను అభ్యర్థిస్తున్నానని షేక్ హసీనా పేర్కొన్నారు. తాను ఇంకా ఎక్కువ సేపు బంగ్లాదేశ్‌లో ఉంటే.. మరింత మంది ప్రాణాలు పోయేవని.. మరిన్ని దేశ వనరులు, ప్రజల ఆస్తులు దెబ్బతినేవని షేక్ హసీనా తెలిపారు. బంగ్లాదేశ్ ప్రజలు తనను ఎన్నుకున్నారని.. కాబట్టి వారికి తాను నాయకురాలిని అయ్యానని. వాళ్లే తన బలం అని చెప్పారు. తన పార్టీ అవామీ లీగ్‌కు చెందిన పలువురు నాయకులు హత్యకు గురయ్యారని, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని.. వాళ్ల ఇళ్లను తగులబెట్టారని వస్తున్న వార్తలు చూస్తుంటే తన గుండె రోదిస్తోందని చెప్పారు. అల్లా దయతో తాను త్వరలోనే బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తానని.. సవాళ్లతో పోరాడిన తర్వాత అవామీ లీగ్ పార్టీని మళ్లీ నిలబడేలా చేస్తానని షేక్ హసీనా హామీ ఇచ్చారు. బంగ్లాదేశ్ భవిష్యత్తు కోసం తాను అల్లాను ప్రార్థిస్తున్నానని.. తన తండ్రి షేక్ ముజీబుర్ రెహమాన్ కలలు కన్న దేశమన.. నా తండ్రితోపాటు కుటుంబ సభ్యులు ప్రాణాలు అర్పించిన దేశమని.. మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.




# బంగ్లాదేశ్‌లో హిందువుల భారీ ర్యాలీ

మొదటి పేజీ తరువాయి...

10% సీట్లు కేటాయించాలనీ డిమాండ్ చేస్తున్నారు. మైనార్టీల హక్కులకు రక్షణ కల్పించేలా కొత్త చట్టాలు తీసుకురావాలనీ నినదించారు. హిందువులకు మద్దతుగా వేలాది మంది ముస్లింలూ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పలు చోట్ల రోడ్‌లు బ్లాక్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అక్కడి మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం దాదాపు 7 లక్షల మంది ఈ ర్యాలీ చేశారు. అటు అమెరికా, బ్రిటన్‌లోనూ ఇదే స్థాయిలో నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ర్యాలీలపై ఆపద్ధర్మ ప్రధాని మహమ్మద్ యూనస్ స్పందించారు. హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. హిందువులు, ముస్లింలు, బౌద్ధులపై దాడులు జరగకుండా చూసుకోవాలని, వాళ్ల కుటుంబాల్ని రక్షించాలని కోరారు. వాళ్లూ ఈ దేశ పౌరులే అన్న విషయం మరిచిపోవద్దని అన్నారు. బంగ్లాదేశ్‌లో ఇంకా అల్లర్లు సద్దుమణగడం లేదు. దాదాపు నెల రోజులుగా అక్కడ ఘర్షణలు కొనసాగుతున్నాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. విద్యార్థులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. షేక్ హసీనా ఇంటినీ ముట్టడించారు. వెంటనే ఆమె అక్కడి నుంచి ఇండియాకి వచ్చారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఈ అల్లర్లను కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తోంది.



కొన్నూరులో పాఠశాల భవనాలను ప్రారంభిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

# సమాజంలో విద్య దానం చాలా గొప్పది

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

### సామాజిక స్పృహతో విరాళం ఇచ్చిన శరత్ రెడ్డి ని అభినందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

వనపర్తి జిల్లా(మధునాపురం),ఆగస్టు11(ప్రభాత ఉదయం) అన్ని దానాల్లో కెల్ల విద్యాదానం చాల గొప్పదని, సామాజిక స్పృహతో విరాళం ఇచ్చి అన్ని సౌకర్యాలతో కోన్నూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మించడం అభినందనీయమని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా, దేవరకద్ర నియోజకవర్గంలోని వనపర్తి రోడ్ మదనాపూర్ మార్కెట్ యార్డు నూతన పాలక వర్గానికి ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . నూతన చైర్మన్ గా పల్లే పాగు ప్రశాంత్ , వైస్ చైర్మన్ కే.తిరుపతి రెడ్డి తో పాటు కమిటీ సభ్యుల చేత జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్పొరేట్ స్థాయిలో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. కొన్నూరు ఉన్నత, ప్రాథమిక పాఠశాల ను దాదాపు రూ. 1.5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో కార్పొరేట్ స్థాయిలో ఆధునికంగా నిర్మించగా మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఉన్నత పాఠశాలలకు రూ. 54.34 లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ. 8.77 లక్షలు మంజూరు చేయగా మిగిలిన మొత్తం స్థానిక ఎం.పి.టి.సి. శరత్ రెడ్డి విరాళంగా ఇచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు ప్రాథమిక పాటశాల, రెండు అంగన్వాడీ కేంద్రాలు ఒకే చోట నిర్వహించే విధంగా నిర్మాణం చేశారు. కొన్నుర్ గ్రామంలో సకల సౌలతులతో కూడిన సరస్వతి ఆలయం ఏర్పడిందని పాఠశాలను అభివర్ణించారు. విద్యార్థులతో ముచ్చటించారు. బన్నీ అనే విద్యార్థిని ను పెద్ద అయ్యాక ఎంచేయాలనుకున్నావు అని ప్రశ్నించారు. నేను ఏం.ఎల్. ఏ అవ్వాలని ఉంది అని అనటంతో మంత్రి ప్రశంసించారు. ఇంకో అమ్మాయి కలెక్టర్ కావాలని ఉందని, ఇంకొకరు ఎప్పి కావాలని ఉందని సమాధానం చెప్పడంతో కన్నూరు గ్రామ ప్రజలు ప్రజాసేవతో కుదుకున్నవారని ప్రశంసించారు. దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... పాఠశాల నిర్మాణానికి పెద్ద మనసుతో నిధులు విరాళం చేసిన శరత్ రెడ్డి, కొండా రెడ్డి లను అభినందించారు. రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతుల పాటు బదిలీ లు పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డి. ఈ. ఒ గోవిందరాజులు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఎంపీటీసీ శరత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీతో కలిసి కాంగ్రెస్ తెలంగాణకు అన్యాయం చేస్తోంది: హరీష్‌రావు



హైదరాబాద్, ఆగస్ట్ 11 (ప్రభాత ఉదయం): తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హామీల్లో ఒక్కటైన రైతుభరోసా ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. అలాగే, నిరుద్యోగులకు గాలికి వదిలేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాగా, హరీష్ రావు సిద్దిపేటలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ..' తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలు అంటూ గొప్పలు చెప్పి.. అధికారంలోకి వచ్చాక అందరినీ మోసం చేశారు. ముఖ్యంగా రైతులను కాంగ్రెస్ సర్కార్ నిండా ముంచింది. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో వాటిపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హస్తం పార్టీ అధికారంలోకి వచ్చి నెలలు గడిచింది. ఆగష్టు నెల వచ్చినా ఇంకా రైతుబంధు డబ్బులే రాలేదని అన్నారు. మరోవైపు, రైతు భరోసా ఊసే లేదని ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో నిరుద్యోగులను గాలికి వదిలేశారని చెప్పుకొచ్చారు. రెండు లక్షల ఉద్యోగాలు అంటూ, జాబ్ క్యాలెండర్ అని ఎన్నో బూటకపు మాటలు చెప్పారని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, యువత, మహిళలు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ ప్రభుత్వం అందరినీ మోసం చేసిందని అన్నారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు.



అమీనా బేగం..



ఆమీనా బేగం బంధువులకు గాయాలు

# భార్య భర్తల మధ్య గొడవ

## పలువురికి గాయాలు

బుద్వేల్, ఆగస్టు11(ప్రభాత ఉదయం):భార్యాభర్తల గొడవ గురించి బస్తీకి చెందిన ఓ వ్యక్తి వద్ద మాట్లాడడానికి వెళ్లిన ఇరు కుటుంబాల సభ్యులు అక్కడ కూడా గొడవపడి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ సంఘటనలో భార్య తరుపు మనుషులకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వారు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి..... రాజేంద్రనగర్ సర్కిల్ చింతల్ మెట్ సులేమాన్ ప్రాంతంలో నివాసం ఉండే ముజీబ్ కు కిషన్ బాగ్ కు చెందిన అమీనా బేగంతో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మంచిగానే ఉన్న వీరి కుటుంబంలో పది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో అమీనా బేగం పుట్టింటికి వెళ్ళిపోయింది. శనివారం సాయంత్రం ముజీబ్ సోదరి నివాసముండే సులేమాన్నగర్ ప్రాంతంలో ఉండే యూసుఫ్ అనే వ్యక్తి వద్ద మాట్లాడడానికి ఇరు కుటుంబాల సభ్యులు వచ్చారు. అక్కడ మాటా మాటా పెరిగి భర్త తరుపు వారు భార్య అమీనా బేగం తరుపు వారిపై దాడి చేసి గాయపరిచారు. మాట్లాడడానికి పిలిచిన ముజీబ్ కూడా తమపై దాడి చేశాడని అమీనా బేగం అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్‌కు మరో భారీ పెట్టుబడి

మొదటి పేజీ తరువాయి...

ప్రకటించారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపా యాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని తెలిపారు.




### హిండెన్‌బర్గ్‌కు సెబీ ఛైర్‌పర్సన్

# షోకాజు నోటీసులు


న్యూఢిల్లీ, ఆగస్ట్ 11 (ప్రభాత ఉదయం): అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువలు కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మారిషస్ ఫండ్‌లలో మాధబి పురికి, ఆమె భర్తకు వాటాలు ఉన్నాయని సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై అమెరికా షార్ట్‌సెల్లర్ సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసింది. ఆ ఆరోపణలపై మాధబి పురి బచ్, ఆమె భర్త ధవల్ బచ్‌లు సంయుక్తంగా హిండెన్ బర్గ్‌కు నోటీసులు జారీ చేశారు. భారత్ చట్టాల్ని ఉల్లంఘించి హిండెన్ బర్గ్ ఆరోపణలు చేసిందని, అందుకే ఈ షోకాజు నోటీసులు జారీచేసిన ట్లు ధవల్ బచ్ దంపతులు తెలిపారు. హిండెన్ బర్గ్ ఆగస్ట్ 10న సంథింగ్ బిగ్ సూన్ ఇండియా అంటూ ట్వీట్ చేసింది. ఆ మరుసటి రోజే అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువలు కృత్రిమంగా పెంచేందు కు వినియోగించిన ఆఫ్‌షోర్ సంస్థల్లో మాధబి పురికి, ఆమె భర్త ధవల్ బచ్ దంపతులకు వాటాలు ఉన్నాయని హిండెన్‌బర్గ్ ఆరోపి స్తూ ట్వీట్ చేసింది. ఆ ట్వీట్‌కు మాధబి పురి స్పందించారు. హిండెన్ బర్గ్ తమ వ్యక్తిగత పరువుకు భంగం కలిగేలా వ్యహరిస్తోందని మండిపడ్డారు. హిండెన్ బర్గ్ రిపోర్ట్‌లో పేర్కొన్న ఫండ్‌లో పెట్టుబడి పెట్టడం సెబీలో చేరడానికి రెండేళ్ల ముందు అంటే 2015లో జరిగిందని గుర్తు చేశారు. ఆ ఫండ్స్‌లో తాము పెట్టుబడులు పెట్టడానికి కారణం..ఆ ఫండ్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్(సీఐఓ) అనిల్ అహుజా తన స్నేహితుడని ధవల్ బచ్ తెలిపారు. అనిల్ అహుజా నా చిన్న నాటి స్నేహితుడు. పైగా ఇన్వెస్ట్‌మెంట్ రంగంలో అపారమైన అనుభవం ఉంది. సిటీ బ్యాంక్, జేపీ మోర్గాన్, 3ఐ గ్రూప్ పీఎల్‌సీ వంటి సంస్థల్లో పనిచేశారు' అని చెప్పారు.

# ఊడిపోయిన తుంగభద్ర డ్యామ్ గేటు

మొదటి పేజీ తరువాయి...

చెందారు. గేటు తీసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేది. గేటు తెగడంతో నీటి ప్రవాహం పోటెత్తింది. తుంగభద్ర డ్యామ్ 33 గేట్ల నుంచి నీరు బయటకు వదిలారు. కర్ణాటక శివమొగ్గలో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యామ్‌కు వరద నీరు పోటెత్తింది. తుంగభద్ర నుంచి సుంకేశుల ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. వరద ఎక్కువగా ఉండడంతో మరమ్మతులకు ఆటంకం కలుగుతోంది. తుంగభద్రలో వరద తగ్గాక అధికారులు మరమ్మతులు చేపట్టనున్నారు. రోజుకు 9 టీఎంసీల చొప్పున 60 టీఎంసీలు అధికారులు ఖాళీ చేయనున్నారు. ప్రాజెక్టులో 60 టీఎంసీలు ఖాళీ చేశాక కొత్త గేటు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. కొట్టుకుపోయిన గేటు నుంచి 75 వేల క్యూసెక్కులు వృథాగా పోతోంది. కొట్టుకుపోయిన గేటుపై భారం పడకుండా మరో 7 గేట్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కొట్టుకుపోయిన గేటు సహా 8 గేట్ల నుంచి లక్ష క్యూసెక్కుల మేర నీరు వృథాగా పోతోంది. కాగ ప్రాజెక్ట్ నుంచి 60 టీఎంసీల నీరు బయటకు పంపిన తర్వాత గేటు పునరుద్ధరణ పనులు చేపడతామని అధికారులు ప్రకటించారు. మరోవైపు ఆదివారం ఉదయం డ్యామ్‌ను కర్ణాటక మంత్రి శివరాజ్ సందర్శించారు. డ్యాట్ గేటు కొట్టుకోని పోవడంతో కర్నూలు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా కౌతాలం, కోస్గి, మంత్రాలయం, నందవరం మండలాలు ప్రజలపై ప్రభావం ఉండనుంది. అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఓ ప్రకటనలో కోరింది. సహాయం కోసం 1070 112, 1800 425 0101 నంబర్‌కు కాల్ చేయాలని కోరింది.





### ఏపీ సీఎం చంద్రబాబు ఆరా..

తుంగభద్ర డ్యామ్ గేటు ఊడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. డ్యామ్ వద్దకెళ్లి పరిస్థితిని గమనించాలని అధికారులను కోరారు. అక్కడి పరిస్థితిని తనకు వివరించాలని కర్నూలు సీఈ, విజయవాడ సెంట్రల్ డిజైన్స్ కమిషనర్, జాతీయ డ్యామ్ గేట్ల నిపుణులు కన్నం నాయుడిని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కోరారు. డ్యామ్ 19వ గేటు నుంచి 35 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని అధికారులు గుర్తించారు.

### త్వరగా గేటు పునరుద్ధరణ చేస్తాం: కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే

తుంగభద్ర డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోవడం బాధాకరం. వీలైనంత త్వరగా గేటు పునరుద్ధరణ చేస్తామని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తెలిపారు. తుంగభద్ర డ్యామ్‌లో 40 %ువీజ%ల నీరు నిల్వ ఉంచి మిగితా నీటిని దిగువకు విడుదల చేస్తే మరమ్మతుకు అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటకు మాత్రమే నీళ్లు అందేలా చూస్తాం. రబీ పంటకు నీరందించడం కొంచెం కష్టమే.. రైతులు సహకరించాలని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కోరారు.

# శ్రావణమాసం సందర్భంగా ప్రవచనాలు అందచేసిన నిజాగుణానంద్ మహా స్వామీజీ



స్వామీజీ నుంచి జ్ఞాపిక ను అందుకుంటున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



ప్రవచనాలు వినడానికి వచ్చిన భక్తులు

బుద్వేల్, ఆగస్టు11(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ రాంబాగ్ రామాలయంలో ఆదివారం రాత్రి బసవ దళ్ ఆధ్వర్యంలో శ్రావణ మాస ప్రవచనం కార్యక్రమం నిర్వహించారు. స్వామీజీ పూజ్య నిజగుణానంద్ పాల్గొని ప్రవచనాలు వినిపించారు. భగవత్ నామస్మరణతో సుఖవంతమైన జీవితాన్ని జీవిస్తామన్నారు. స్వచ్ఛమైన మనసు కలిగి ఉండి తోటి వారిని ప్రేమించే గుణం కలిగిన వారికి మోక్షం లభిస్తుందన్నారు. ధర్మాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. శ్రావణ మాసంలో శాఖాహార భోజనం తీసుకుని ఎక్కువ సమయం దేవుని పూజలకు కేటాయిస్తే మంచిదన్నారు. తోటి వారికి సేవ చేసే గుణం అలవర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పుణ్యం కార్యక్రమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ భక్తి మార్గంతోనే మోక్ష మార్గం అన్నారు. సన్మార్గంలో నడుచుకోవడం మంచిదని సూచించారు. శ్రావణమాసంలో బసవదళ్ ఏర్పాటుచేసిన స్వామీజీ ప్రవచన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్నిచ్చిందన్నారు. కార్యక్రమంలో భక్తులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎస్సై కుమార్ గౌడ్ గుండెపోటుతో మృతి



శంషాబాద్,ఆగస్టు 11( ప్రభాత ఉదయం) గుండెపోటుతో ఎస్సై మల్కాపురం కుమార్ గౌడ్ మృతి చెందారు . తొండపల్లి గ్రామానికి చెందిన కుమార్ గౌడ్ గత వారం రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. శనివారం రాత్రి గుండపోటు రావడంతో ఆయన మృతి చెందారు. 1987 సంవత్సరంలో కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరిన ఆయన అంచలంచలుగా ఎదుగుతూ 2016 లో ఎస్ ఐ గా పదోన్నతి పొందారు. రాజేంద్రనగర్ ఎస్ ఓ టీ లొ పనిచేస్తున్న ఆయన గతవారం తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వెంటనే ఆయన నగరంలోని ప్రముఖ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స జరిపిస్తుండగా అతని ఆరోగ్యం మరింత క్షీణించింది. చికిత్స పొందుతూ ఉండగానే గుండెపోటు రావడంతో శనివారం సాయంత్రం మృతి చెందారు . సౌమ్యుడు మృదు స్వభావిగా పేరు ఉన్న కుమార్ గౌడ్ మరణించడం పట్ల పలువురు ప్రముఖులు పోలీసు అధికారులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయనకు రెండుసార్లు ప్రభుత్వం సేవా పథకాన్ని అందజేసింది. ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం మహాసేవ పథకం అందుకోవాల్సిందిగా ఆయనకు ఆహ్వానాన్ని అందించింది. మహాశివ పథకం అందుకోకుండానే ఆయన తుది శ్వాస వదిలారు. దీంతో తొడుపల్లి ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి



# సురంగల్ గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

మొయినాబాద్, ఆగస్ట్ 11 (ప్రభాత ఉదయం) మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో నిర్వహించిన సురంగల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. గ్రామానికి చెందిన యువ నాయకుడు గుమ్మల్ల సీతారాం రెడ్డి స్పాన్సర్ గా ముందుకు రాగా బేగరి వినోద్ కుమార్, బండారి విజయ్ లు క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ లో గ్రామానికి చెందిన ఆరు జట్లు పాల్గొని హెూరాహెూరీ తలపడగా ఆదివారం జెసిబి జగన్ జట్టు, సందీప్ సిరి జట్టు ఫైనల్ కు చేరుకున్నాయి. ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో జెసిపి జగన్ జట్టు, సందీప్ సిరి పెట్టు హెూరావూరి తలపడగా సందీప్ సిరి జట్టు, జెసిపి జగన్ జట్టుపై విజయం సాధించింది. విజేతగా నిలిచిన సందీప్ సిరి జట్టుకు షీల్డ్ తో పాటు రూ. 20 వేల నగదు బహుమతి, ద్వితీయ స్థానంలో నిలిచిన జెసిపి జగన్ జట్టు కు షీల్డ్ తో పాటు రూ.10 లు నగదును బహుమతిగా స్పాన్సర్ గుమ్మాల సీతారామరెడ్డి అందజేశారు. క్రికెట్ టోర్నమెంటులో బెస్ట్ బ్యాట్స్ మెన్స్ గా బేగరి వినోద్ కుమార్, బెస్ట్ బౌలర్ గా ఎర్రోళ్ల చింటూ బంగారం ప్రతిభను కనబరిచి షీల్డ్ కైవసం చేసుకున్నారు కార్యక్రమంలో వివిధ జట్ల కెప్టెన్లు బోర్ర జగన్,, ఎర్రోళ్ల రామచందర్, బోర్ర సందీప్, కర్రోళ్ల కిట్టు, మేకల సురేష్, కే బాల్ రాజ్,జ్, గ్రామ యువ నాయకులు కే నారాయణ రెడ్డి, మహేష్ రెడ్డి, నిర్ధుల విగ్నేష్ రెడ్డి, ఎర్రోళ్ల అనిల్, బి చిన్న, మేకల మల్లేష్, ఈగ సాయి కిరణ్ రెడ్డి, చేగూరి మధుసూదన్ గౌడ్,ఎర్రోళ్ల చిన్న, బి శ్రీకాంత్, సోమ జ్ఞానేశ్వర్, ఎలుగని జనార్ధన్, ఎల్గని సాయికుమార్ గౌడ్, యాలాల సందీప్ రెడ్డి, చేకూరి విజయ్ గౌడ్,ఎన్ పవన్ కుమార్ రెడ్డి, కర్రోళ్ల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



# మాజీ మంత్రి సబితా రెడ్డిని కలిసిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

వెంకటేష్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సబితా రెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్ట్ 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ చెందిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ తన జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డిని స్థానిక నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం శ్రీనగర్ కాలనీలో గల మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో కలిసిన సందర్భంగా వెంకటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు ఆమె తెలి పారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... నిరంతరం ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగడంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపైన జరుగుతున్న మారణ హెూమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా:

బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

హిందువులపై జరుగుతున్న అట్రాసిటీస్ కి వ్యతిరేకం గా గళం ఎత్తాలి



రాజేంద్రనగర్, ఆగస్టు11(ప్రభాత ఉదయం)లిబంగ్లాదేశ్ లో హిందువుల పైన జరుగుతున్న మారణ హెూమాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... అసలు ఎక్కడ ఉందో కూడా తెలియని గాజా లో ఒక ప్రాంతం కోసం ll Eyes on Rafa అనే హ్యాష్‌ట్యాగ్ వేసి ట్విట్టర్ లో పోస్టు షేర్ చేసిన సెలబ్రిటీ లు బంగ్లాదేశ హిందువుల విషయంలో ఎందుకు మాట్లాడలేదు?సెక్యులరిజం అనేది హిందువులకి మాత్రమే వర్తిస్తుందా? వేల మంది హిందువులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ బతుకుతున్నారు. నా బెంగాలీలు అని డబ్బా ప్రచారం చేసే మమతా బెనర్జీ కి బంగ్లాదేశ్ లో హిందువులు, బెంగాలీల వ్యధలు కనపడట్లేదా? నేను అసలైన హిందువు అని డప్పులు కొట్టిన రాహుల్ గాంధీ...బంగ్లాదేశ్ హిందువుల పైన మారణహెూమం జరుగుతుంటే నోరు ఎందుకు పెగలట్లేదు? ఇప్పటికైనా ఈ సెలబ్రిటీలు,నాయకులు స్పందించకపోతే,హిందువుల ఓట్లు అడిగే అర్హత,హిందువులని మా సినీ పరిశ్రమ ని ప్రోత్సహించండి అని అడిగే అర్హత కోల్పోతారు. బంగ్లాదేశ్ ప్రధానిని బయటికి వెళ్లగొట్టి హిందువులను ఎందుకు టార్గెట్ చేశారు ?గొడవలు చేశారా? ఎప్పుడన్నా మతం గురించి మాట్లాడారా? ఎందుకు హిందువుల దేవాలయాలు ధ్వంసం చేస్తున్నారు? ఆఖరికి జెస్సోర్ అనే ప్రాంతంలో హిందువులు,మార్వాడీలు ఉన్న 5 స్టార్ హెూటల్ కి నిప్పు పెడితే,కేవలం 100 కిలోమీటర్ల దూరం లో ఉన్న మమతా బెనర్జీ వేడుక చూశారు.మమత కి,కాంగ్రెస్ కి ఇక సిగ్గు ఉంటె హిందువుల ఓట్లు అడగకూడదు.హిందూ మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి.బంగ్లాదేశ్లో ఎప్పుడు గొడవలు అయినా గాని హిందువులు బలైతున్నారు ఎందుకు ? బంగ్లాదేశ్ గొడవలకి హిందువులకి ఏం సంబంధం? ఇంత కిరాతకానికి పాలు పడుతున్నారు.సోషల్ మీడియాలో చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది, సెక్యులరిజం, అని మాట్లాడేవాళ్లు ఎందుకు మాట్లాడలేరు? మాట్లాడితే ఎవరేమంటారు? అని భయం నరేంద్ర మోడీ గారు CAA ఎందుకు తేవాలనుకున్నారో అర్థమవుతుందా? వివిధ దేశాలలో హిందువులకి అన్యాయం జరిగితే అక్కున్న చేయించుకోవడానికి ఇలాంటి CAAని తీసుకురావాలని అన్నారు కానీ బిజెపి మాట్లాడితే మతతత్వం అని అంటారు ఈ సెక్యులర్ వాళ్ళు మా ఆలయాల్లో మేము పూజలు చేసుకుంటాం అంటే,హిందువులకి మతస్వేచ్ఛ ఉండాలి అని కబుర్లు చెప్తారు.మరి ఇప్పుడు బంగ్లాదేశ్ దాడులకి పాల్పడిన వాళ్ళకి మతస్వేచ్ఛ కోసం చెప్పరా?? ఒక్క మతాన్ని కించపరిస్తే మనదేశంలో ధర్నాలు రాస్తరోకోలు చేస్తారు కానీ వేరే దేశంలో మన హిందువుల పట్ల జరుగుతున్న దాడుల మీద ఆలయాల, మీద మహిళలపై , మానభంగాలు, మగవారిని బతికుండగానే కండ్లు పీకేసి, చర్మం, వలసి వాళ్ళ భార్యల ముందే పెట్రోల్ పోసి చంపుతున్నారు ఇది దేనికి నిదర్శనం ఒక్కసారి ఆలోచించండి మనం ఏడ బతుకుతున్నాం ఎందుకు బతుకుతున్నాం నోరు ఉండి కూడా మాట్లాడలేని, కనులు ఉండి కూడా చూడలేని ?జనం మధ్యన బతుకుతున్నాం రేపు ఈ సంఘటన మన దాకా రావచ్చు మన ఇంటి దాకా రావచ్చు.ప్రజలందరు జ్ఞానం తో ఆలోచించాలి.హిందువులపై జరుగుతున్న అట్రాసిటీస్ కి వ్యతిరేకం గా గళం ఎత్తాలి అని బాల్ రెడ్డి అన్నారు.




# కంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

మధుబన్ కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన..


100 మందికి వెల్ఫేర్ అసోసియేషన్ ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ..

మానవసేవే మాధవ సేవ :

వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డివి.కుమార్

రాజేంద్రనగర్,ఆగస్టు 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవులపల్లి డివిజన్ మధుబన్ కాలనీలో లయన్స్ క్లబ్ సనత్ నగర్ ఆధ్వర్యంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 250 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు,ఐ డ్రాప్స్ అందజేశారు.100 మందికి కంటి అద్దాలు వెల్ఫేర్ అసోసియేషన్ ఉచితంగా పంపిణీ చేశారు.ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.శస్త్ర చికిత్సలు అవసరం ఉన్న 70 మందికి ఉచితంగా శాస్త్ర చికిత్సలు జరిపేలా ఏర్పాటు చేశారు.మధుబన్ కాలనీలో కంటి వైద్య శిబిరం నిర్వహించి,పేదలకు వైద్యసేవలు అందిస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్ బృందాన్ని స్థానికులు అభినందించారు.ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు డివి.కుమార్ మాట్లాడుతూ...పేద ప్రజలందరికీ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడమే అసోసియేషన్ లక్ష్యమని తెలిపారు. కాటేదాన్ పరిశ్రామిక ప్రాంతమైన మధుబన్ కాలనీలో లయన్స్ క్లబ్ వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.లయన్స్ క్లబ్ సేవలను మధువన్ కాలనీ చుట్టుపక్కల బస్తీల ప్రజలు ఉపయోగించుకున్నారని తెలిపారు.లయన్స్ క్లబ్ ద్వారా పేద ప్రజలకు సేవలను అందిస్తూ వేలాదిమందికి కంటి చూపులను అందిస్తుందని డివి.కుమార్ అభివర్ణించారు.ఉచిత కంటి వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం మధుబాన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు హనుమంతరావు,కాలేషావలి,మైలార్ దేవులపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,మధుబన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నరసింహ రావు(నాని),తదితరులు పాల్గొన్నారు.





పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నవయుగ యూత్ క్లబ్ ప్రతినిధులు

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్ట్ 11(ప్రభాత ఉదయం) ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్, మైలార్దేవ్పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవహర్లాల్, నవ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, నరేష్ కలిసి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందచేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు నిర్వహణ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. పాఠశాలలో ప్రహరీ గోడ లేకపోవడం వల్ల దొంగల బెడద , బడుల్లో స్వీపర్లు, అటెండర్లను లేకపోవడంతో పారిశుధ్య సమస్యలు నెలకొంటున్నాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత అతి పెద్ద సమస్యగా మారిందని సమస్యలను తీర్చి విద్యార్థులకు విద్యాలయంలో అన్ని రకాలుగా సౌకర్యాలు ఏర్పడే విధంగా దృష్టి పెట్టాలని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవహర్లాల్, నరేష్ లు విజ్ఞప్తి చేశారు. అందుకు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ మందిత అధికారులతో చర్చించి పాఠశాలలో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



1999 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు

# కృషి హైస్కూల్‌లో 25 సంవత్సరాల క్రితం చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బుద్వేల్, ఆగస్టు11(ప్రభాత ఉదయం) : 25 సంవత్సరాల క్రితం రాజేంద్రనగర్ లో గల వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో ఉన్న కృషి హై స్కూల్ లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. తమకు ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పిలిచి సన్మానాలు చేశారు. చిన్ననాటి స్నేహితుల క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని సహఫంక్తి భోజనాలు చేశారు. అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు, ఉపాధ్యాయులు లలిత, కమల, విజయలక్ష్మి, ఉపేంద్ర , పావని, విజయభాస్కర్ రెడ్డి , అబ్దుల్ ను ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. విదేశాలలో ఉన్న పూర్వ విద్యార్థులతో సైతం వీడియో కాల్ చేసి మాట్లాడి తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని తెలియజేశారు.

# శివరాంపల్లి సరస్వతి విద్యాపీఠంలో నిరంతర ప్రశిక్షణ వర్గ తరగతులు

రాజేంద్రనగర్, ఆగస్ట్ 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి లోగల సరస్వతీ విద్యాపీఠం లో తెలంగాణ భాగ్యనగర్ విభాగ్ విభాగ్ స్థాయి కేంద్రంగా 10th,11th. ఆగస్టు శనివారం , ఆదివారం నిరంతర ప్రతిక్షణం వర్గ తరగతులు కొనసాగాయి. ఈ శిక్షణా తరగతులను స్టేట్అడిషనల్ ఎకాడమిక్ ఇంచార్జ్, విద్యా భారతి సౌత్ సెంట్రల్ జోనల్ మానక్ పరిషత్ ఇంచార్జ్ ఊరే సాంబశివరావు , హైదరాబాద్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ జమలాపూర్ గంగాధర్ లు ప్రారంభించారు. 150 మంది ఆచార్యులు ప్రశిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో ప్రబంధ కారిణిసభ్యులు పెండ్యాల చంద్రమోహన్ ,గొట్టే అనిల్ , సదాల చంద్రారెడ్డి , శ్రీకాంతాల రమేష్ , షీలా సంతోష్ , మోహన్ రెడ్డి , కాసోజుభూషణ్ , డాక్టర్ అమరేందర్, గున్నాల దశరధరెడ్డి , వేద గణిత ప్రముఖులు నరసింహారావు పాల్గొన్నారు.




# రాజేంద్రనగర్ సర్కిల్‌కు చెందిన ఇద్దరికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మారక అవార్డులు





అవార్డు తీసుకుంటున్న టీవీ9 జర్నలిస్ట్ ఎం. బాలసుబ్రమణ్యం

బుద్వేల్, ఆగస్టు11(ప్రభాత ఉదయం) : జంట నిగదాలకు చెందిన ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఉత్తమ సామాజిక సేవ పురస్కారాల ప్రధానంలో రాజేంద్రనగర్ చెందిన ఇద్దరు అవార్డులు తీసుకున్నారు. బాలీవుడ్ గాయని పూర్ణిమ శ్రేష్ట , డీసీపీ మధుకర్ స్వామి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు . 20 సంవత్సరాలుగా టీవీ9 లో జర్నలిస్టుగా పనిచేస్తున్న హైదర్ గూడ కు చెందిన ఎం బాలసుబ్రమణ్యం తో పాటు శ్రీ శ్రీనివాస సేవా సమితి ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న బుద్వేల్ బన్సీలాల్ నగర్ కు చెందిన పెండ్యాల సాయి మల్లిక్ కు ఈ అవార్డులు వచ్చాయి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ స్మారక ఉత్తమ సామాజిక సేవ పురస్కారాలు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ పురస్కారాలు తమపై మరింత బాధ్యతను పెంచాయన్నారు.




అవార్డు తీసుకుంటున్న పెండ్యాల సాయి మల్లిక్

# ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామ సెంటర్ ఏర్పాటు



మదనాపురం మండలం కోన్నూరులో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ,ఎమ్మెల్యే జీఎంఆర్



కార్యక్రమంలో చిన్నారితో ముచ్చటిస్తున్న మంత్రి దామోదర్



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సామాన్యుడికి కార్పొరేట్ వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యం**

**మదనపురం మండలం కొన్నూర్ గ్రామంలో సబ్ స్టేషన్ , పలు భవనాలను ప్రారంభించిన గౌరవ వైద్య ఆరోగ్య మంత్రివ దామోదర్ రాజనర్సింహ , ఎమ్మెల్యే జిఎంఆర్**

వనపర్తి జిల్లా(మదనపురం),ఆగస్టు11(ప్రభాత ఉదయం) ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా మదనపురం మండలంలోని కొన్నూరు గ్రామంలో నూతన సబ్ స్టేషన్, నూతన పల్లె దవాఖాన, నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవం, నూతన జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ భవనాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, స్థానిక ఎమ్మెల్యే జీఎంఆర్, స్థానిక నాయకులు శరత్ రెడ్డి , మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి జిల్లా ఇన్చార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ శ్రమించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులతో కలిసి ఆత్మీయంగా ముచ్చటించి వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకుని, చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... పేద ప్రజలకు అందుబాటులో ఒక డయాలసిస్ సెంటర్, క్యాన్సర్ ను ముందుగా గుర్తించే క్యాన్సర్ స్క్రీనింగ్ యంత్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేసారు. స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ విజ్ఞప్తి మేరకు %చీ౧%-44 జానంపేట వద్ద ట్రామ సెంటర్ ని ఏర్పాటు చేస్తున్నామని, గతంలో కాగితాలకే పరిమితమైన దేవరకద్రలో వంద పడకల ఆసుపత్రి, కొత్తకోటలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఇప్పటికే అనుమతులు ఇచ్చామని, వాటిని యుద్ధ ప్రాతిపదికన నిర్మించి ప్రజలకు అందుబాటులో తెస్తామని, సామాన్యుడికి కూడ కార్పొరేట్ వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ... అన్ని దానాల్లో కెల్లా విద్యాదానం గొప్పదని తమ స్వగ్రామంలో తమ సొంత ఖర్చులతో అధునాతన స్కూల్ బిల్డింగ్ కు సంబంధించి అదనపు గదులు , అన్ని వసతులు కల్పించిన దాతలను అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగా ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, అదేవిధంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మదనాపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామచంద్రి యాదవ్ ని మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మూలమల వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణాపురం కాంగ్రెస్ నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**మాజీ జెడ్పీ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి .. బోనమెత్తిన బాచుపల్లి**

కుత్బుల్లాపూర్, ఆగస్టు11(ప్రభాత ఉదయం) అమ్మవారి ఆశీస్సులతో ప్రజల సుభిక్షంగా ఉండాలని మాజీ జెడ్పి చైర్మన్, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం శ్రావణ బోనాలు సందర్భంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి లో కౌలన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బోనాల పండుగలో పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ పట్నం సునీతా మహేంధర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. కౌలన్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ యువజన నాయకుడు కౌలన్ బాల్ రెడ్డి, మౌనిక రెడ్డి, అంజమ్మ తదితరులు సునీత మహేందర్ రెడ్డి ను తమ ఇంటి అడపడుచుగా ఆహ్వానించారు. అంతకు ముందు కీసర మండలం చీర్యాలలో అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే సికింద్రాబాద్, కంటోన్మెంట్, కాజిగూడ, జె పి ఎల్ కన్వెన్షన్, గండిపేట, కొత్తపేటలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల ఇంఛార్జీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## సాహిత్యం, కలలు సమాజ చైతన్యానికి దోహద పడతాయి

**ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11(ప్రభాత ఉదయం)సమాజ చైతన్యానికి సాహిత్యం కలలు ఎంతో ఉపయోగపడతాయని ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి ఆశన్న తెలిపారు. ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్లో ఆదివారం నిర్వహించారు. విద్య, విజ్ఞానం, మూఢనమ్మకాలు, సామాజిక చైతన్యం తదితరా అంశాలపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కవులు,కళాకారులపై ఉందని గుర్తు చేశారు. విద్య విజ్ఞానం పట్ల ప్రతి విద్యార్థికి, తల్లిదండ్రులకు అవగాహన పెంచేందుకు ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను కళారూపాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా శౌర్య యాత్ర పేరుతో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కళాజాతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి సామాజిక చైతన్యం రావాలంటే విజ్ఞానం, వినోదం, వికాసం ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సాహిత్యం కళలపైన అవగాహన పెంచేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కళా రంగంలో సేవలు అందిస్తూ చనిపోయిన కళాకారులకు విపత్తులో ప్రాణాలు కోల్పోయిన ప్రజల జిల్లా కమిటీ తరపున నివాళులు అర్పించారు. సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు వి నరసింహ, సహాయ కార్యదర్శి లక్ష్మి, జిల్లా నాయకులు అభిషేక్, తిమ్మప్ప, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## లేఅవుట్లలో పార్కు స్థలాలను అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోండి

శంషాబాద్, ఆగస్టు 11 ( ప్రభాత ఉదయం) శంషాబాద్ లోని పలు గ్రామపంచాయతీ లేఔట్లలో ఉన్న పార్కులను ఓపెన్ ప్లేస్ లను అమ్ముకొని కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. తొండుపల్లి. గండిగూడ. ఘాన్సీమియా గుడ గ్రామాలలో వెలిసిన పెద్దపెద్ద లేఔట్లలో గతంలో పార్కు స్థలాల కోసం వదిలిన ఓపెన్ స్థలాలను తిరిగి విక్రయించుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. . గ్రామపంచాయతీ లేఔట్ ఉండడంతో గతంలో పనిచేసిన సర్పంచులు కానీ ప్రస్తుతం ఉన్న సర్పంచ్లను కానీ విలువైన స్థలాలను దొడ్డిదారిన విక్రయించుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల పార్కు స్థలాలను ఆక్రమించుకుంటున్న వారిపై మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు కోడూరి సురేందర్. దామోదర్ లు తెలిపారు . కోట్లాది రూపాయల విలువచేసే స్థలాలను లేఅవుట్ యాజమాన్యాలు మాజీ సర్పంచులు కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. లే అవుట్ లలో ప్రజా అవసరాల కోసం వదిలివేసిన స్థలాలను కబ్జా చేస్తే భవిష్యత్తు తరాలకు కనీస సౌకర్యాలు కల్పించడానికి ఇబ్బందికరంగా మారుతుందని వారు తెలిపారు. పార్కులు ఏర్పాటు చేయాలన్న పాఠశాలలు గుడులు. కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలన్న ఇలాంటి స్థలాలు లేకుండా పోతున్నాయని తెలిపారు. మునిసిపల్ అధికారులు జోక్యం చేసుకొని ప్రభుత్వ స్థలాలను పార్కు స్థలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. గ్రాండ్ విల్లి లేఅవుట్ లో సర్వేనెంబర్ 70 లో ఉన్న దాదాపు 800 గజాల స్థలాన్ని కబ్జా చేసి దాని చుట్టూ ప్రహరీ నిర్మిస్తున్నారని అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. అధికారులు స్పందించని పక్షంలో జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



బిఆర్ఎస్, బిజెపి నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ యాదవ్

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం తథ్యం

**శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్**

**స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమయాత్తం కావాలి**

శంషాబాద్, ఆగస్టు 11(ప్రభాత ఉదయం) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు. ఆదివారం రాత్రి శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో చౌదరి గూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు . కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచితస్థానం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులకు పార్టీ కండువా కప్పి స్వాగతించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతబాయిలింగమయ్య, చౌదరిగూడ పార్టీ అధ్యక్షులు దేవేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆశోక్ బృందం చౌదరిగూడ వార్డు సభ్యులు పొగాకు మల్లేష్ ,మునగల మహేష్, చింతబాయిసురేష్, మునుగల ప్రభాకర్, రాకేష్, సిద్దు , మంచే కుమార్ యాదవ్, నర్సింగ్ యాదవ్ ,కిట్టు, ప్రసాద్, దుర్గంబాయి బిక్షపతి, విజయ్, సుమన్ ,రమేష్, మహేష్ ,మోహనరావు, రాజు యాదవ్ ,సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుంగ్-ఫూ కరాటే యుద్ధ విద్యల బెల్ట్ పరీక్ష

**యుద్ధ విద్య విద్యార్థిని విద్యార్థులకు ఎంతో అవసరం**

గద్వాల(ఎర్రవల్లి),ఆగస్టు11(ప్రభాత ఉదయం) ఎర్రవల్లి మండల కేంద్రంలో కుంగ్ – ఫూ యుద్ధ విద్యల బెల్ట్ పరీక్ష నిర్వహించడం జరిగిందని మాస్టర్లు విజయ్, రాజులు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కుంగ్ – ఫూ కరాటే యుద్ధ విద్యను ఎర్రవల్లి మండల కేంద్రము తో పాటు చుట్టూ గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు నేర్చుకోవడం జరుగుతుందని, ఆదివారం వారికి బెల్టు పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... శరీర దారుఢ్యం, ఆరోగ్యానికి, ఆత్మరక్షణకు, కుంగ్ – ఫూ కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, ప్రతి ఒక్కరూ యుద్ధ విద్యలు నేర్చుకోవాలని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని స్వీయ రక్షణ తో పాటు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని వారు కోరారు . విద్యార్థినీ విద్యార్థులు కుంగ్ – ఫూ కటాస్ స్పారింగ్, జిమ్నాస్టిక్ వెపన్ కటాస్ తదితర యుద్ధ విద్యను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు, అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పరిపూర్ణాచారి, మన్నెం, నరసింహులు, శేషు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రాచమల్ల యాదగిరి



శంషాబాద్, ఆగస్టు 11 ( ప్రభాత ఉదయం) సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా శంషాబాద్ పట్టణానికి చెందిన రాచమల్ల యాదగిరి నియమితులయ్యారు. శంషాబాద్ పట్టణంలోని సిద్ధాంతి బస్సుకి చెందిన రాచమల్ల యాదగిరిని కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ శని వారం నిర్ణయం తీసుకున్నారు. సిపిఐ జిల్లా నిర్మాణ కమిటీ సమావేశం శనివారం శంషాబాద్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో యాదగిరిని జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఆయన శంషాబాద్ మండల కార్యదర్శిగా పార్టీ పటిష్టానికి కృషి చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ... శంషాబాద్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో పార్టీ పటిష్టం చేయడం కోసం పార్టీ తనపై వచ్చిన బాధ్యతను విస్మరించకుండా పనిచేస్తానని అన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శంషాబాద్,ఆగస్టు 11( ప్రభాత ఉదయం) శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కిషన్ గూడా కు చెందిన బిజెపి నాయకుడు కొండ పరమేష్ గౌడ్ మేనల్లుడు మల్కాపురం విజయ్ కుమార్ వివాహము నవనీత తో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రామచంద్రపురం లో జరిగిన వివాహ వేడుకలకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## అన్నదాతకు అండగా ప్రభుత్వం: మంత్రి దామోదర్ రాజనర్సింహ

మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ





కార్యక్రమంలో మాట్లాడుతున్న మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్

### కాంగ్రెస్‌లో పనిచేసిన వారికి సముచిత స్థానం

మదనాపురం, ఆగస్టు11(ప్రభాత ఉదయం) అన్నదాతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం మదనపురం మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ కి, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి కి, దేవర కద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి కొత్తకోట, మదనపురం మండల కేంద్రాలలో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అనంతరం మదనపురం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ , సభ్యుల ప్రమాణ స్వీకారం లో పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేసిన నాయకులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తే పదవులు దక్కుతాయ్ అనడానికి నేడు ప్రమాణస్వీకారం చేసిన మదనపురం మార్కెట్ కమిటీ బృందమే నిదర్శనమని పేర్కొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.